ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 05.06.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యోగాసనాలు ఆరోగ్య సమస్యల నివారణకు ఆచరణాత్మకమైన పరిష్కారమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. భారత రిజర్వ్ బ్యాంక్ ఈ రోజు తన ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తుంది.
3. ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. నైరుతి ఋతు పవనాలు నిన్న కేరళ తీరం దాటడంతో ఈ రోజు కేరళ , కర్ణాటక రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియచేసింది.

**PM - YOGASANA CHAMPIONSHIP**:

వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్'లో పాల్గొంటున్న క్రీడాకారులు తమ స్వదేశాలకు తిరిగి వెళ్ళినప్పుడు, ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన 'యోగా 365' ప్రచారానికి ప్రపంచ రాయబారులుగా మారాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో మోదీ మాట్లాడుతూ, ఏడాది పొడవునా ప్రజలు యోగాతో ముడిపడి ఉండేలా ప్రోత్సహించడానికి సమాజాలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ 'యోగా 365' ప్రచారాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ పోటీలకే పరిమితం కాకుండా యోగాపై విస్తృత అవగాహన కల్పించడంలో సహాయపడాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న అథ్లెట్లను ప్రధానమంత్రి కోరారు. అహ్మదాబాద్ వేదికగా మొదటి వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్ జరుగుతున్న తరుణంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ పోటీల్లో 60కి పైగా దేశాల నుండి 400 కంటే ఎక్కువ మంది పోటీదారులు పాల్గొంటున్నారు. జూన్ 4 నుండి 8 వరకు జరుగుతున్న ఈ ఈవెంట్, యోగాసనాలను ఒక క్రమబద్ధమైన అంతర్జాతీయ క్రీడగా అభివృద్ధి చేయడానికి ఒక మైలురాయి లాంటి ప్రయత్నంగా

పరిగణించబడుతోంది. యోగా ఆకర్షణ కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాదని, అది ముందస్తు ఆరోగ్య రక్షణకు ఒక ఆచరణాత్మక విధానాన్ని అందిస్తుందని మోదీ అన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ కేవలం ఒక క్రీడా పోటీ మాత్రమే కాదని, యోగా యొక్క విస్తృత సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడానికి ఇదొక గొప్ప అవకాశమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారతదేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా యోగాని విస్తరించడం లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ముందంజలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా యోగాసనాలను ప్రోత్సహించడంలో నిమగ్నమైన క్రీడా అధికారులు నిర్వాహక సంస్థలతో పాటు, ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి కూడా వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్‌కు పూర్తి మద్దతు లభించింది.

**BYTE … PM, MODI**

NSD

**PM - GUJARAT AND DAMAN**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు గుజరాత్‌లోని సూరత్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రహదారులు, విద్యుత్, పారిశ్రామిక రంగాలలో 18 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. ప్రధాని మోదీ మొదట హజీరాను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న పారిశ్రామిక, మౌలిక వసతుల ప్రాజెక్టులను సమీక్షిస్తారు, ఆపై మధ్యాహ్నం భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం, సాయంత్రం ప్రధాని దామన్‌ను సందర్శించనున్నారు. దామన్‌లో సుమారు 2,970 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రాంతీయ మౌలిక సదుపాయాలకు భారీ ఊతాన్నిస్తూ, 8 వరుసల వడోదర-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలోని కీలక ప్యాకేజీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు దేశానికి అంకితం చేయనున్నారు. ఇది గుజరాత్, మహారాష్ట్రల మధ్య రవాణా అనుసంధానాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. గిరిజన ప్రాంతాలకు స్టాట్యూ ఆఫ్ యూనిటీకి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు వీలుగా జాతీయ రహదారి 56 లోని కీలక విభాగాలను నాలుగు వరుసల రహదారిగా మార్చే పనులకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

NSD

**RBI-MONETARY POLICY**:

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈరోజు తన ద్వైమాసిక ద్రవ్య పరపతి విధానాన్ని ప్రకటించనుంది. మానిటరీ పాలసీ కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ ఉదయం వెల్లడిస్తారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరలు, రూపాయి విలువ క్షీణత బలహీనమైన రుతుపవనాల వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి రెపో రేటును పెంచడం సరి కాదని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక తెలియచేసింది. మార్కెట్ అస్థిరతలను సరిచేయడానికి ఆర్థిక స్థిరత్వానికి మద్దతుగా ఆర్‌బీఐ స్వల్పకాలిక వడ్డీ రేటు సాధనాలను లిక్విడిటీ చర్యలను ఉపయోగించవచ్చని నివేదిక సూచించింది . భారతదేశం ఇప్పటికీ ఇతర దేశాలతో పోలిస్తే బలమైన స్థూల ఆర్థిక పునాదులను కలిగి ఉందని, ప్రస్తుత ద్రవ్యోల్బణ సవాలు ప్రధానంగా అంతర్జాతీయ కారణాల వల్ల, ప్రత్యేకించి పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న ముడి చమురు ధరల వల్ల సంభవిస్తోందని ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది.

NSD

**JAISHANKAR – UK**:

మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, యూకే విదేశాంగ కార్యదర్శి వైవెట్ కూపర్ నిన్న న్యూఢిల్లీలో 'ఇండియా-యూకే విజన్ 2035' పురోగతిని సమీక్షించడానికి మొదటి వార్షిక సమావేశాన్ని నిర్వహించారు. వృద్ధి, సాంకేతికత ఆవిష్కరణలు, రక్షణ భద్రత, వాతావరణం స్వచ్ఛమైన ఇంధనం, విద్యతో సహా ఇండియా-యూకే విజన్ 2035లోని మొత్తం ఐదు ఐదు ఐదు మూలస్తంభాల కింద సాధించిన పురోగతిని ఇరు మంత్రులు సమీక్షించారు. సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే అవకాశాలను మంత్రులు స్వాగతించారు ఇది త్వరలోనే అమలులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కీలక ఖనిజాల రంగాలతో సహా ఇండియా-యూకే టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్ పరిధిలోని వివిధ కార్యక్రమాలలో సాధించిన పురోగతి పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షణ భద్రత విషయానికి వస్తే, పరస్పర శిక్షణా సంస్థలలో సైనిక బోధకుల మార్పిడితో సహా నూతన పరిణామాలు పురోగతిని మంత్రులు స్వాగతించారు.

**BYTE … JAI SHANKAR**

NSD

**PM ADVISOR**:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సలహాదారుగా 1987 బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తరుణ్ కపూర్ పదవీకాలాన్ని మరో ఏడాది పాటు పొడిగిస్తూ కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ, ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి కార్యాలయంలో కపూర్ పొడిగించిన పదవీకాలం ఈ నెల 10వ తేదీ నుండి అమలులోకి వస్తుందని, ఇది ఒక సంవత్సరం పాటు కొనసాగుతుందని సిబ్బంది శిక్షణ శాఖ తెలియజేసింది. అలాగే, వాషింగ్టన్ డీసీలోని ప్రపంచ బ్యాంక్ ప్రధాన కార్యాలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నీలకంఠ మిశ్రాను మూడేళ్ల కాలపరిమితికి నియమిస్తూ క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

NSD

**ENVIRONMENT DAY**:

ఈరోజు ప్రపంచవ్యాప్తంగా 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' జరుపుకుంటున్నారు. భూమిపై జీవాన్ని రక్షించడానికి అవగాహన పెంచే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమ లో భాగంగా 1973 నుండి ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన దీనిని నిర్వహిస్తున్నారు. ప్రకృతిని ఈ భూగ్రహాన్ని రక్షించడానికి సానుకూల పర్యావరణ చర్యలు చేపట్టేలా అంతర్జాతీయంగా అవగాహన పెంపొందించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచారంలో భాగంగా దేశ రాజధానిలోని మైదాన్‌గఢిలో ఉన్న నమో ఆక్సిజన్ పార్క్‌లో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్‌లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాల్లో పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

NSD

లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్, రాజ్యాంగ నిపుణుడు సుభాష్ సి. కశ్యప్ నిన్న న్యూఢిల్లీలో సుదీర్ఘ అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన వయస్సు 97 సంవత్సరాలు. దేశంలో జమిలి ఎన్నికలపై చట్టపరమైన ముసాయిదాను రూపొందించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీలో డాక్టర్ కశ్యప్ సభ్యుడిగా ఉన్నారు. 100కు పైగా పుస్తకాలను రచించిన ఆయన, 1983 నుండి 1990 వరకు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌గా సేవలందించారు. డాక్టర్

కశ్యప్ మృతి పట్ల ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సెంతాపాన్ని వ్యక్తం చేశారు.

NSD

**EVE IMD - WEATHER**:

నైరుతి రుతుపవనాలు ఈరోజు కేరళను తాకాయి. రాబోయే ఏడు రోజుల్లో కేరళ, కర్ణాటకలలో భారీ నుండి అతి భారీ వర్షాలు, తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రేపు మాహే, పుదుచ్చేరి, కరైకాల్‌లలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, కొంకణ్, గోవా, లక్షద్వీప్, మధ్య మహారాష్ట్ర, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

NSD

**MEN'S U-18 ASIA CUP HOCKEY TOURNAMENT**

జపాన్‌లోని కాకమిగహారా హాకీ స్టేడియంలో ఈరోజు జరగనున్న పురుషుల అండర్-18 ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇక మహిళల అండర్-18 ఆసియా కప్‌లో, గ్రూప్ దశలో అజేయంగా నిలిచిన భారత జట్టు సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.

NSD

**PM - YOGASANA CHAMPIONSHIP**:

Prime Minister Narendra Modi has called upon athletes participating in 'World Yogasana Championship' to become global ambassadors of the Ayush Ministry's 'Yoga 365' campaign when they return to their home countries. Speaking at the opening ceremony of the championship in Ahmedabad, Mr Modi said Ministry of AYUSH has launched 'Yoga 365' campaign to encourage year-round engagement with yoga and promote healthier lifestyles across communities. Prime Minister urged athletes from across the world to help spread awareness about yoga beyond the championship. The appeal came as Ahmedabad hosted the first World Yogasana Championship, which has attracted more than 400 competitors

from over 60 countries. The event is being held from June 4 to 8 and is regarded as a landmark effort to develop Yogasana as a structured international sport. Mr Modi said yoga's appeal extended beyond physical fitness and offered a practical approach to preventive health. Prime Minister said the championship represented more than a sporting competition and offered an opportunity to spread the broader message of yoga worldwide. The Ayush Ministry has been at the forefront of government initiatives aimed at expanding yoga participation in India and internationally. The World Yogasana Championship has also received support from the Ministry alongside sports authorities and organising bodies involved in promoting Yogasana globally.

**PM - GUJARAT AND DAMAN**:

Prime Minister Narendra Modi will visit Surat in Gujarat today to launch multiple development projects worth over 18 thousand 800 crore rupees in road, power, and industrial sectors. Mr Modi will first visit Hazira, and will review ongoing industrial and infrastructure projercts before addressing a large public gathering in the afternoon. Later, in the evening PM is scheduled to visit Daman to inaugurate and lay the foundation stone for various projects worth around 2,970 crore rupees in Daman. "In a major boost to regional infrastructure, Prime Minister Narendra Modi will dedicate key packages of the eight-lane Vadodara-

Mumbai Expressway to the nation today, significantly enhancing connectivity between Gujarat and Maharashtra. The Prime Minister will also lay the foundation stone for the four-laning of critical sections on National Highway 56 to improve access to tribal regions and the Statue of Unity.

**RBI-MONETARY POLICY**:

Reserve Bank of India (RBI) will announce its bi-monthly Monetary Policy today. RBI Governor Sanjay Malhotra will announce the decisions taken by the Monetary Policy Committee (MPC) this morning. According to the SBI Research Report, a repo rate hike will not be an appropriate response to deal with challenges like rising inflation and crude prices, depreciating rupee and a potentially weak monsoon. It has instead suggested that RBI can use short-term interest rate tools and liquidity measures to address market distortions and support financial stability. The SBI Report states that India continues to enjoy relatively strong macroeconomic fundamentals and that the current inflation challenge is being driven largely by external factors, particularly geopolitical tensions in West Asia and rising crude prices.

**JAISHANKAR – UK:**

External Affairs Minister Dr S Jaishankar and UK's Foreign Secretary Yvette Cooper held first annual meeting in New Delhi yesterday to review India-UK Vision 2035. Both Ministers reviewed the progress made under all five pillars of India-UK Vision 2035, including Growth, Technology and Innovation, Defence and Security, Climate and Clean Energy and Education. The Ministers welcomed opportunities unlocked by the Comprehensive Economic and Trade Agreement, CETA and looked forward to its early entry into force. They expressed satisfaction at the progress on various initiatives under India-UK Technology Security Initiative, including in the fields of Artificial Intelligence and critical minerals.

**PM ADVISOR:**

The Appointments Committee of the Cabinet has approved a one-year extension for Tarun Kapoor, a retired 1987-batch IAS officer, as Advisor to the Prime Minister Narendra Modi. The Department of Personnel and Training informed that Mr Kapoor's extended tenure in the Prime Minister's Office takes effect on 10th of this month for a further period of one-year. The Appointments Committee of the Cabinet has approved the appointment of Neelkanth Mishra as Executive Director, World Bank Headquarters, Washington DC, for a tenure of three years.

**ENVIRONMENT DAY:**

World Environment Day is being celebrated across the globe today. It has been observed on 5th June every year since 1973 as part of the United Nations Environment Programme to build awareness to save life on Earth. The day is observed to raise global awareness to take positive environmental action to protect nature and the planet Earth. On the occasion of World Environment Day, Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav and Minister of State Kirti Vardhan Singh will participate in a tree plantation programme at Namo Oxygen Park at Maidangarhi in the national capital under the Ek Ped Maa Ke Naam campaign. Several Union Ministers, Chief Ministers, Ministers, MPs, MLAs, will participate in World Environment Day events at the state level. The day raises awareness, mobilises action, and promotes environmental sustainability. Through campaigns, events, and initiatives, the day inspires individuals and communities to make changes, fostering a sense of urgency and addressing environmental challenges for a sustainable future.

**SUBHASH C. KASHYAP PASSED AWAY**
Former Lok Sabha Secretary General and constitutional expert Subhash C. Kashyap passed away in New Delhi yesterday following a prolonged illness. He was 97. Dr Kashyap was part of the high-level committee headed by former president Ram Nath Kovind to prepare a legal framework on simultaneous elections. Author of over 100 books, he served as the secretary general of Lok Sabha from 1983 to 1990. Vice President C P Radhakrishnan has expressed grief at the passing of Dr Kashyap. Prime Minister Narendra Modi has condoled the passing of former Secretary General of the Lok Sabha Dr Subhash C Kashyap.

**EVE IMD - WEATHER**:

The Southwest Monsoon has set in over Kerala today. The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Kerala and Karnataka, and heavy rainfall over Tamil Nadu during the next seven days. Heavy to very heavy rainfall is also likely over Mahe, Puducherry and Karaikal tomorrow. The IMD has predicted heavy rainfall over the Andaman and Nicobar Islands, Andhra Pradesh, Konkan, Goa, Lakshadweep, Madhya Maharashtra, Sub-Himalayan West Bengal, Sikkim, Telangana, Uttarakhand and the Northeastern states during the next two days. According to the weather agency, Himachal Pradesh, Ladakh, and Jammu and Kashmir are likely to experience thunderstorms and hailstorms till Saturday.

**MEN'S U-18 ASIA CUP HOCKEY TOURNAMENT**
India will take on arch-rivals Pakistan in the semifinal of the Men's U-18 Asia Cup Hockey tournament at Kakamigahara Hockey Stadium in Japan today. In the women's U-18 Asia Cup, India progressed to the semifinals after remaining unbeaten in the group stage and will face China today at 9.30 AM IST.